అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ట్రైయినీ కలెక్టర్ అభిజ్ఞ మాళవియా
- ప్రారంభమైన గ్రామసభలు
- పాల్గొన్న ప్రజలు, అధికారులు

సిరికొండ: అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ట్రైయినీ కలెక్టర్ అభిజ్ఞ మాళవియా అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు రాంపూర్, కోండపూర్‌లో గ్రామసభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, రైతుభరోసా పథకాల లబ్ధిదారుల జాబితాను ప్రకటించారు. పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు కౌంటర్ ఏర్పాటు చేశారు. డీఎల్‌పీవో ఫణీందర్, తహసీల్దార్ తుకారం, ఎంపీడీవో రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ ఉపేందర్ పాల్గొన్నారు.

నార్నూర్: మండలంలోని నార్నూర్, మహాగావ్, ఉమ్రి గ్రామాల్లో గాదిగూడ మండలంలోని లోకారి (కె), మెడిగూడ, డాబా గ్రామాల్లో సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులను ఎంపిక చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం గోడలపై అతికించిన లిస్ట్‌లో పేర్లు చూసేందుకు ప్రజలు ఇబ్బంది పడ్డారు. అదనపు పేర్లు నమోదు విషయంలో అధికారులు స్పష్టత ఇవ్వలేదు.

బజార్‌హత్నూర్: రైతుభరోసా, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం మండలంలోని అనంతపూర్, బుర్కపల్లి, అందుగూడ, బజార్‌హత్నూర్, గిర్నూర్, దేగామ, గోకొండ, హర్కాయి గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి డీసీవో మోహన్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ శంకర్, ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, ఎస్సై అప్పారావ్, సునీల్‌రెడ్డి, శ్యాంరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

తలమడుగు: ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం జరుగుతుందని తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని అర్లి(కె), బరంపూర్, కజ్జర్ల, రత్నాపూర్, బరంపూర్, కోసాయి, కుచులపూర్, పునగుడా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎవరైన మిస్ అయితే తిరిగి దరఖాస్తులు చేసుకోవాలన్నారు.
కార్యక్రమంలో ఎంపీవో వినోద్, ఏవో ప్రమోద్‌రెడ్డి, టీఏ స్వామి, డిప్యూటీ తహసీల్దార్ ప్రేమ్‌నివాస్, పం చాయతీ కార్యదర్శులు వినోద్, శివకుమార్ పాల్గొన్నారు.


సిరికొండ: మాట్లాడుతున్న ట్రైయినీ కలెక్టర్ అభిజ్ఞ మాళవియా

బోథ్: మండలంలోని కసుగుట్ట, అందూర్, నాగాపూర్, సాకెర, గుర్రాలతండా, సాంగ్వి, నక్కలవాడ, బాబెర, దేవుల్ నాయక్‌తండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. కసుగుట్టలో పలువురు ఉద్యోగుల పేర్లు రేషన్‌కార్డుల లబ్ధిదారుల జాబితాలో రావడంతో అధికారులు వారి పేర్లను తొలగిస్తామన్నారు. బుధవారం బోథ్, నిగిని, పొచ్చెర, కుచులాపూర్, బిర్లాగొంది, కరత్వాడ, పార్డి కె, కేశవ్‌గూడ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని సమాక, హర్కపూర్, దేవాపూర్, పిప్రి, దన్నోరా(బి), వడగామ్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భానుకుమార్‌ల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల జాబితా ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం, ఎంపీవో జీవన్ రెడ్డి, ఏపీవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజు 271 దరఖాస్తులు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అర్లి (బి), భీంసరి, పిప్పల్‌ధరి, దిమ్మ, చిట్యాల్ బోరి, కచికంటి, న్యూ రాంపూర్, తిప్ప గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి పద్మ భూషన్ రాజు మండలంలోని భీంసరి, కచికంటి గ్రామాల్లో పర్యటించగా సూపర్ వైజర్లు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో 271 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 196 మంది రేషన్ కార్డులు, 75 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.


నేరడిగొండ: మాట్లాడుతున్న ఎంపీవో లక్ష్మణ్

ఇచ్చోడ: అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తామని జెడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. బోరిగామలో నిర్వ హించిన గ్రామసభలో ఎంపీడీవో లక్ష్మణ్, ముఖరా(కె)లో నిర్వహించిన సభలో మండల వ్యవసాయాధికారి కైలాస్, దుబార్‌పేట్‌లో నిర్వహించిన గ్రామసభలో ఎంపీవో సత్యానంద్ పాల్గొన్నారు.

నేరడిగొండ: గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీవో లక్ష్మణ్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని ఆరెపల్లి, బంధంరేగడి, బొందిడి, కిష్టాపూర్, కుమారి, కుంటాల(బి), లింగట్ల, వెంకటాపూర్, వాగ్దారి, వాంకిడి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో అధికారులు పాల్గొన్నారు. అర్హులైన వారు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుంటాల(బి), వాంకిడి గ్రామాల్లో ఎంపీడీవో రాజ్‌వీర్ పాల్గొన్నారు.

తాంసి: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. మండలంలోని హస్నాపూర్ రైతువేదికలో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి లింగయ్య, తహసీల్దార్ లక్ష్మి, బసవేశ్వర్, ఏఈ నజీర్, సంతోష్ పాల్గొన్నారు.


నార్నూర్: గ్రామసభలో పాల్గొన్న అధికారులు


బోథ్: కనుగుట్ట గ్రామంలో..


ఇంద్రవెల్లి: అర్హుల పేర్లు ప్రకటిస్తున్న అధికారులు


ఆదిలాబాద్‌రూరల్: మాట్లాడుతున్న ఎంపీడీవో


తాంసి: మాట్లాడుతున్న అడ్డి భోజారెడ్డి

క్లుప్తంగా

మహాసభలు విజయవంతం చేయండి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బోథ్: తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్, ఏఐటీయూసీ అనుబంధ మహాసభలను బీడీ కార్మికులు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ బీడీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ కోరారు. కోరుట్లలో జరిగే మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. జనవరి 30, 31న మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సిరిపురం దాసు, గోదావరి, నరేశ్, మున్సిఫ్ పాల్గొన్నారు.

అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరణ

ఇచ్చోడ: మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం, ఐదో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ యూనిస్ సలీం తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదో తరగతిలో 40 సీట్లలో 30 మైనార్టీలకు 10 సీట్లు ఇతర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్‌లో సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులో 80 సీట్లకు 60 సీట్లు మైనార్టీలకు, 20 సీట్లు ఇతరులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం

నేరడిగొండ: పాఠశాల అభివృద్ధికి హిందీ స్కూల్ అసిస్టెంట్ వెండి కిషోర్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమని తేజాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనిలత అన్నారు. ఉపాధ్యాయుడు వెండి కిషోర్ కుమార్ పాఠశాల వేదికపై షెడ్ నిర్మాణంతో పాటు మహనీయుల చిత్రపటాల ఏర్పాటు కోసం తన సొంత డబ్బులు రూ.60 వేలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నేరడిగొండ: మండలంలోని రోల్‌మామడ సహాయ ఆదివాసీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్‌లు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కరణ్, గులాబ్ సింగ్, శ్యామ్ రెడ్డి, అనిల్, మనిరాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని రాజుర గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ జాదవ్ సునీత అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నార్నూర్: గాదిగూడ ఆర్ఐ జాదవ్ ప్రభావతి కుమారుడు ఇటీవల మృతి చెందడంతో మంగళవారం కుమురం భీం జిల్లా డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌తో పాటు కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ మండల కేంద్రంలోని ఆమె స్వగృహంలో పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కైలాస్‌నగర్: నార్నూర్ మండలం మలేగావు ఘాట్ వద్ద ఐచర్ వాహనం బోల్తా పడిన ఘటనలో గాయపడి రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులపై రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను అడిగి తెలుసుకున్నారు.

23న మందకృష్ణ రాక

ఆదిలాబాద్‌రూరల్: హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న వేల గొంతులు–లక్షల డప్పులు కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ రానున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవనంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

మందుల కొరత లేకుండా చూడాలి

బోథ్: మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వెంకటేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బోథ్ మండల కేంద్రంలో మాట్లాడుతూ.. ఆసుపత్రిలో మందుల కొరత ఉండటంతో ప్రైవేట్ షాప్‌ల్లో కొనాల్సి వస్తోందన్నారు. దీనివల్ల పేద ప్రజలకు వైద్యానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు స్పందించి ఆసుపత్రిలో మందులు కొరత లేకుండా చూడాలన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన

నార్నూర్: ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం మంగళవారం గాదిగూడ మండలంలోని రుప్పాపూర్ గ్రామంలో సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ఐ అనూష మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్, రోడ్డు భద్రత, డ్రగ్స్, క్షయ, డెంగ్యూ, మలేరియా తదితర సామాజిక అంశాలపై కళాజాత బృందంతో ఆటపాటల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామీణ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాజాత బృందం టీం కోఆర్డినేటర్ ఆత్రం గోవిందరావు, రాథోడ్ శంకర్, గొడెం ఆసీస్, నగేశ్, ఆశ వర్కర్ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అభివృద్ధి పనులకు భూమిపూజ

నార్నూర్: జాతీయ బంజారా దీక్షభూమి అభివృద్ధి కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని కుమురం భీం డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి(హెచ్) దీక్ష భూమి వద్ద రూ. 24 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణానికి దీక్ష గురువు ప్రేంసింగ్ మహరాజ్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల పుణ్యక్షేత్రం మహారాష్ట్రలోని పొరాదేవి తర్వాత నార్నూర్ మండలంలోని కొత్తపల్లిలో ఉందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, బానోత్ గజానంద్‌నాయక్, రాథోడ్ శేషరావు, తదితరులు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న విశ్వప్రసాద్

రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలి

నేరడిగొండ: మండలంలోని ప్రతీ పోలింగ్ బూత్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎలా అవమానించిందో, బీజేపీ ఎలా ఆయనను, ఆయన ఆలోచన విధానాన్ని గౌరవించిందో ప్రతీ గ్రామాన ఈనెల 22, 23 తేదీల్లో వివరించాలన్నారు. 24, 25 తేదీల్లో ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు రాజ్యాంగం గురించి అవగాహన కల్పించాలన్నారు. అలాగే వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత మోర్చా మండల అధ్యక్షుడు లింగంపల్లి సురేశ్, పరశురాం, మెరుగు శ్రీధర్ రెడ్డి, దూత్వాల రంజిత్, ఏలేటి మనోజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సాబ్లే సంతోష్ సింగ్

ఆరోగ్య నియమాలు పాటించాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలని హెచ్ఈవో పవార్ రవీందర్ అన్నారు. నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వాగ్దారి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ (టీబీ) మహమ్మారికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దేశంలో నిర్మూలించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ కవిత, ఆశ వర్కర్ వనిత పాల్గొన్నారు.


మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

సన్మానం

నార్నూర్: ఉద్యోగ విరమణ సహజమని, శేష జీవితం ఆనందంగా గడపాలని జిల్లా సంక్షేమ అధికారిని సబితా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో సీడీపీవో శారద ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ పొందిన 33 మంది అంగన్‌వాడీ టీచర్స్, ఆలయాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 35 ఏళ్ల సేవలందించి పదవి విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ప్రత్యేక జ్ఞాపిక అందజేశారు.

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ మాల సంక్షేమ సంఘం సభ్యులు కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌ను మర్యాద పూర్వంగా కలిశారు. మంగళవారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ సంఘ భవనం అసంపూర్తిగా ఉందని, త్వరలో సంఘ భవనం పనులు జరిగేలా చూడాలన్నారు. ప్రహరీ, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆడే గజేందర్ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

'కాంగ్రెస్ పేదల ప్రభుత్వం'


మాట్లాడుతున్న బత్తుల రమేశ్

బోథ్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందని కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేశ్ అన్నారు. మంగళవారం బోథ్‌లో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి భూమిలేని నిరుపేదలకు రూ. 12 వేల నగదును అందిస్తున్నారన్నారు., ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు రైతుభరోసా, రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకాలతో పాటు రానున్న రోజుల్లో పేదలకు మరిన్ని పథకాలను అందిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు.

పేదలకు 'ఆత్మీయ భరోసా'

నేరడిగొండ: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం రూ.12వేలు అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని బొందిడి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు డిప్యూటీ తహసీల్దార్ మహేశ్ లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. సమావేశంలో పంచా యతీ కార్యదర్శి అరుణ్, గ్రామస్తులు ఆడే జనార్దన్, మధుకర్, రాథోడ్ సుభాష్ పాల్గొన్నారు.

బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేయండి

బోథ్: బోథ్ నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బోథ్‌లో మాట్లాడుతూ... నియోజకవర్గ కేంద్రమైనా ఫైర్‌స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేవన్నారు. బోథ్‌ను ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే బోథ్ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

'ఫాసిస్టు విధానాలు విడనాడాలి'

ఎదులాపురం: కేంద్రం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఉద్యమకారులపై హత్యాకాండకు పాల్పడుతూ ఫాసిస్టు విధానాలు అవలంబిస్తోందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జగన్ సింగ్ ఒక ప్రకటనలో అన్నారు. ఉద్యమకారుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతేకానీ ఇష్టారీతిన ఎన్‌కౌంటర్ చేయడం సరికాదన్నారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

నేరడిగొండ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని కుమారి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని సీఎం కప్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రానున్న ఒలింపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న గజేందర్

ఖందేవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నార్నూర్: ఆదివాసీ గిరిజనులైన తొడసం వంశీయుల ఆరాధ్య దైవం ఖందేవుని మంగళవారం జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. తొడసం వంశానికి చెందిన ఆడపడుచు దాదాపు రెండు కిలోల నువ్వుల నూనె తాగి మొక్కు తీర్చుకోవడం ఈ పుణ్యక్షేత్రం విశిష్టత అన్నారు. తరతరాలను చూస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి అందిస్తూ ఎంతో నియమనిష్ఠలతో భక్తిశ్రద్ధలతో పుష్యమాసంలో పూజలు చేస్తారన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మరోతి, బానోత్ గజానందు నాయక్, జాదవ్ కైలాష్, డిగాంబర్ అడే, కాంతారావు దుర్గే, రాథోడ్ ఉత్తమ్ పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న భక్తులు

సంస్కారం పెంపొందించేందుకు కృషి

ఎదులాపురం: విద్యతో పాటు బస్తీల్లో ఉన్న పేద విద్యార్థులకు సంస్కారం, దేశభక్తిని పెంపొందించడానికి విద్యాభారతి సంస్కార కేంద్రాలను నిర్వహిస్తోందని విద్యాభారతి అఖిల భారతీయ సేవా ప్రముఖ్ రాం స్వరూప్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా 12,500 సంస్కార కేంద్రాలను విద్యాభారతి నిర్వహిస్తోందన్నారు. విద్యతోపాటు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీస్తామన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం, ప్రజ్ఞా పాటవాలు, బుద్ధి, మనస్సు వికాసం కూడా అదే స్థాయిలో వికాసం చెందాలన్నారు. ఆదిలాబాద్ కేంద్రంలో మరిన్ని సంస్కార కేంద్రాలు నడవడానికి పుర ప్రముఖులు, విద్యావంతులు కూడా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో విద్వాన్ రెడ్డి, శాస్త్రి, గంగాధర రెడ్డి, కట్టా నాగాచారి, వేణుమాధవ్ పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

ఆదిలాబాద్: విద్యార్థులు పట్టుదలతో చదవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ఎస్ గార్డెన్‌లో వారాహి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పరీక్షలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం వక్తలు సైకియాట్రిస్ట్ డాక్టర్ ఓం ప్రకాష్, పోటీ పరీక్షల నిపుణులు పురుషోత్తం రెడ్డి, మోటివేషనల్ స్పీకర్ వేణు, రమణ గౌడ్ డ్రగ్స్, సైబర్ క్రైమ్, మానసిక ఒత్తిడిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ హసీబుల్లా, సీఐ శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు రామగిరి శిరీష్, ప్రవీణ్, మహేశ్, నిఖిల్ పాల్గొన్నారు.

అడ్డదారిలో బాల్యం..!



బడికి వెళ్లి పాఠాలు నేర్చుకోవాల్సిన చిన్నారులు అడ్డదారిలో పయనిస్తున్నారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పలువురు బాలురు మార్కెట్‌యార్డుకు వచ్చే వాహనాల పైకెక్కి ప్రమాదకరంగా పత్తిని తీసుకోవడంతో పాటు కిందపడిన పత్తిని ఏరుకుంటున్నారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్